# పేకాట శిబిరం పై పోలీసుల దాడి

*11 మంది జూదరుల అరెస్టు, 80 వేల 8800 నగదు స్వాధీనం*



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6**

గిద్దలూరు మండలం తిమ్మాపురం గ్రామ శివారు పొలాల్లో పేకాట అడుతున్నట్లు పక్కా సమాచారం తో గిద్దలూరు సీఐ సురేష్ , సిబ్బంది తో దాడి చేసి 11 జూదరులను అరెస్టు చేసి వారి నుండి రు 80 వేల 800 లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు . ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ పేకాట, బెట్టింగ్ , మట్కా లాంటి జూదలై ఉక్కు పాదం మోపుతామన్నారు.

## బూచేపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అశోక్ కుమార్



**అద్దంకి ఆర్.సి(పెన్ పవర్) ఏప్రిల్ 6**

ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి. శివప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్. అశోక్ కుమార్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా డాక్టర్. అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీ బలోపేతానికి బూచేపల్లి. శివప్రసాద్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ సెక్రెటరీ కోయి. అంకారావు, అద్దంకి నియోజకవర్గ పరిశీలకులు ప్రసాద్, రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ కోటిరెడ్డి, గుజ్జుల. జగన్మోహన్ రెడ్డి, పాలపర్తి. శ్రీధర్, నూకతోటి.అశోక్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐటీయుసి మహాసభల కరపత్రం విడుదల



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 6**

భారత కమ్యూనిష్టు పార్టీ సిపిఐ అనుభంద సంఘం ఏఐయుటిసి జిల్లా మహాసభలు ఈనెల 8 తేదీన జరగనున్నాయి సి ఎస్ పురం మండల ఏఐటీయు సి నాయకులు ఎస్ కె వై మౌలాలి మండలంలో ఏఐయూటిసి సభ్యులతో కరపత్రం విడుదల కార్యక్రమం సోమవారం జరిగింది ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ కార్మికుల హక్కులకొరకు ఏఐటీయుసి నేటికి 100 సంవత్సరాలు అలుపెరగని పోరాటాలు నడిపి కార్మికుల కొరకు ఎంతో మంది ప్రాణాలర్పించారని, ఆ ఫలితమే కార్మికులకు చట్టాలు చేసారని ఈ సదర్భంగా గుర్తు చేసారు నేటికి ఏఐయుటిసి ఎర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా కనిగిరిలో ఈనెల 8 తేదీన జరగు జిల్లా మహాసభలకు మండలంలో అన్ని కార్మిక సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గుని జిల్లా మహాసభను విజయవంతంచేయాలని మండల ఏఐటీయుసి నాయుకులు ఎస్ కె వై మౌలాలి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయుకులు ఆర్ గురవయ్య ఆటో సంఘం నాయుకులు వై మోషయ్య సంఘం నాయుకులు పెయింటు కార్మిక సంఘం నాయకులు ఎస్ కె ముస్తాపా తదితరులు పాల్గొనారు.

## నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.2,06,369/- లు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 6**

జిల్లాలో ప్రసిద్దిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.2,06,369/- లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిక్కెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ. 53,990/- లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.22,640/- లు, అన్నదానం విరాళంల ద్వారా ఆదాయం రూ.37,127/-లు, ఇతర విరాళముల ద్వారా ఆదాయం రూ.92,612 /- లు వచ్చినట్లు తెలిపారు.

# సెల్ ఫోన్లు, సోషల్ మీడియా వ్యసనానికి పిల్లల్ని దూరంగా ఉంచండి

*విద్యతో పాటు ఆట -పాట ముఖ్యమే*

*అరుణోదయ స్కూల్ 36 వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల*

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6**

విద్యార్థి దశలో మొబైల్ ఫోన్ల వినియోగానికి, సోషల్ మీడియాకు పిల్లల్ని దూరంగా ఉంచితే వారి బంగారు భవితకు బాటలు వేసినవారమవుతామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. అరుణోదయ పబ్లిక్ స్కూల్ 36 వ వార్షికోత్సవ వేడుకలను స్థానిక సీతారామ కల్యాణ మండపంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే కు అపూర్వ స్వాగతం పలికారు. విద్యార్థునులు నృత్య రూపకం ద్వారా ఎమ్మెల్యే పై పూలవర్షం కురిపించారు . అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవం వేడుకను ప్రారంభించారు . ఈసందర్బంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలంటే ఆలోచన , ఆచరణలు కూడా ఉన్నతశీ గా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని, వారు అందులో విజ్ఞానమునకు సంబంధించినవి చూస్తూన్నరా ? లేక చెడు వ్యసనాలకు



సంబంధించినవి చూస్తున్నారా? అనేది గమనించాలన్నారు . నేడు కూటమి ప్రభుత్వం విద్యార్థులకు , విద్య కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్నో పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందని, దాని వల్ల ప్రతి పేద



విద్యార్థికి ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉన్నత విద్య అందుతుందన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే ను శాలువ పూలమల , జ్ఞాపిక ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6**

భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను గిద్దలూరు లో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని బీజేపీ పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్య కార్యక్రమం లో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాషి వెంకట రామాంజనేయులు, సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు కె చంద్ర మోహన్, బాదుల్లా, కొప్పుల నరసింహులు, గిద్దలూరు రూరల్ బీజేపీ అధ్యక్షులు కె వెంకటేశ్వర రెడ్డి,దప్పిలి వినోద్ కుమార్ రెడ్డి,జిల్లా ఎస్ సి మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, మునగ నూరి రామక్రిష్ణ, ముప్పూరి శ్రీనివాసులు, సంతోష్ కుమార్, పీరయ్య , శివపురం రవి కుమార్, బండారి జయ ప్రసాద్, కాశి రావు,పార్టీ జెండాను ఆవిష్కరించారు. గిద్దలూరు గాంధీ బొమ్మ సెంటర్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పి శెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ, దేశాభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి పి.వి.ఎన్. మాధవ్ ఆదేశాలు, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు సూచనల మేరకు మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పార్టీ స్థాపకులను స్మరించుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## జెండా ఆవిష్కరించిన బిజెపి నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 6**

భారతీయ జనతా పార్టీ 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కనిగిరి టౌన్ అధ్యక్షులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారి వాజ్పేయి యొక్క స్ఫూర్తితో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని దేశ అభివృద్ధిలో బిజెపి కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు.దేశ రక్షణే ధ్యేయంగా స్థాపితమై ప్రపంచంలోని అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి వద్దిపాటి వెంకటేష్, సీనియర్ నాయకులు ముక్కువెంకటరెడ్డి , తిప్పలూరి శ్రీనివాసులు, మస్తానయ్య, బీజేవైఎం ఉపాధ్యక్షులు నవీన్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారావు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నకేశవులు, వేణు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐతో గిరిజనులు - గిరిజనులతో సీపీఐ

*అటవీ భూమి నుంచి విముక్తి కల్పించాలి: సీపీఐ డిమాండ్*

**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 6**

మండలంలోని చిన్న పిఆర్సీ తండాలో గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. మండల కార్యదర్శి జివి గున్నాధం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల హక్కుల సాధనలో సీపీఐ ఎప్పటినుంచో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ అని అన్నారు. యర్రగొండపాలెం ప్రాంతానికి సీపీఐ సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఇళ్ల నిర్మాణం, పెన్షన్లు, మౌలిక సదుపాయాల విషయంలో గిరిజనులు ఇంకా వెనుకబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.సీపీఐ రాష్ట్ర నాయకుడు కృష్ణగౌడ్ మాట్లాడుతూ గిరిజన భూ హక్కులు, ఉపాధి హామీ వంటి పథకాలు పోరాట ఫలితమేనన్నారు.జిల్లా నాయకుడు దేవండ్ల శ్రీనివాస్ దేశంలో పేదరికం ఇంకా తొలగలేదని విమర్శించారు.

**అటవీ భూమి నుంచి విముక్తి ఎప్పుడు..?**

చిన్న పిఆర్సీ తండా 5 కుటుంబాలతో ప్రారంభమై ప్రస్తుతం 180 కుటుంబాలకు పెరిగింది. 1985లో అటవీ భూమిపై పట్టాలు ఇచ్చినా, ఇప్పటికీ పూర్తి హక్కులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.రోడ్లు,



కాలువలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి మౌలిక అవసరాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ చిన్న అభివృద్ధి పనికైనా అటవీ అధికారుల అనుమతి అవసరం అవుతోంది.అటవీ భూమిని రెవెన్యూ భూమిగా మార్చి హక్కులు కల్పించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారానికి సీపీఐ మద్దతు ఇవ్వాలని గ్రామస్తులు కోరగా, పార్టీ నాయకులు పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు సయ్యద్ యాసిన్, జిల్లా నాయకులు దేవేండ్ల శ్రీనివాస్, గిరిజనవాసులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార మీ లక్ష్యం

ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6**

గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు., కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ , పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే తెలిపారు అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల వేదిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొని అర్జీలు అందించారు.

## మార్కాపురంలో 'మీకోసం' కార్యక్రమం - 35 ఫిర్యాదుల స్వీకరణ



**మార్కాపురం అర్బన్, పెన్ పవర్ ఏప్రిల్ 6**

ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే లక్ష్యంతో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీకోసం' (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 35 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు డిఎస్పీ యు. నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అధికారులు స్వయంగా విని, వాటిపై సవివరంగా విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. అందిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి, చట్టపరమైన విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ముఖ్యంగా భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వచ్చాయి. ప్రజల విశ్వాసాన్ని పెంపొందిస్తూ బాధితులకు తక్షణ సహాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పొదిలి సీఐ రాజేష్ కుమార్, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, వైపాలెం సీఐ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ ప్యానల్‌లో గెలుపొందిన మెంబెర్స్‌ని సన్మానించిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6**

గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం లో నూతనంగా బార్ అసోసియేషన్ ప్యానల్ మెంబెర్స్ ఎన్నికలో వరుసగా 3 సార్లు గెలుపొందిన అధ్యక్షుడు పాలుగుళ్ల శేష శయనా రెడ్డి గెలుపొందినారు. వైస్ ప్రెసిడెంట్. తిరుమల ప్రసాద్‌గా, లైబ్రేరియన్ రైడర్ బాబు గెలుపొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని కలిసి శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు సన్మాన కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ నాగేంద్ర బాబు, వెంకట రామిరెడ్డి, యాసిన్ భాషా, భూపని వెంకటేశ్వర్లు, సిద్దయ్య,



పిచ్చయ్య, ఆదేం తదితరులు పాల్గొని సన్మానించారు.

# బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 6**

బీజేపీ ఆవిర్భావం నుంచి దేశ అభివృద్ధి దిశగా అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. సోమవారం బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గడియారం సెంటర్ లో స్థానిక నాయకులతో కలిసి బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రయాణాన్ని, సాధించిన విజయాలను గుర్తుచేసారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. మూడుసార్లు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి, పారదర్శక పాలన అందిస్తున్న బీజేపీపై ప్రజలకు విశ్వాసం మరింత పెరిగిందన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. దేశవ్యాప్తంగా ప్రజాసేవలో ముందంజలో నిలుస్తూ, ప్రపంచంలోనే అతిపెద్ద కార్యకర్తల బలాన్ని కలిగిన రాజకీయ పార్టీగా ఎదిగిందని పేర్కొన్నారు. దేశభక్తి, సిద్ధాంత నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావం బీజేపీ ప్రత్యేకతలని ఆయన పేర్కొన్నారు. ఈ విలువలతో పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ సహచర కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు.దేశంలో అవినీతి, అక్రమాలు, విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా బీజేపీ నిరంతరం పోరాటం చేసిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి ఏలూరు రామచంద్ర రెడ్డి,ప్రకాశం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు శిరసన గుండ్ల శ్రీనివాసులు, నియోజకవర్గ నాయకులు పివి కృష్ణారావు, బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు శాసనాల సరోజిని,డాక్టర్ షేక్ షబానా,బొంతల కృష్ణ, తంగిరాల అశోక్ రెడ్డి,మద్దెల లక్ష్మి,జీవి రెడ్డి,రాజా శ్రీకాంత్,చాతరాజు పల్లి ప్రవీణ్,అంకయ్య,రామకృష్ణ బిజెపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 6**

పొదిలిలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం నాడు స్థానిక రథం రోడ్డులోని వాసవి కాంప్లెక్స్ వద్ద భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీజేపీ విశిష్టత గురించి వివరించారు. అలాగే సమాజాభివృద్ధి కోసం బిజెపి చేస్తున్న సేవా కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి, సీనియర్ బిజెపి నాయకులు మాగులూరి రామయ్య, పందిటి మురళి, మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, బిజెపి మైనారిటీ మోర్చా నాయకులు సయ్యద్ ఖాదర్ భాష తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరి సుధాకర్‌కు దివి శివరాం పరామర్శ



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 6**

పట్టణ తెలుగుదేశం పార్టీ కోశాధికారి కొత్తూరి సుధాకర్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఒంగోలు నగరంలోని సంఘమిత్ర హాస్పటల్ నందు గుండెకు స్టంట్ వేయించుకొని కందుకూరు పట్టణంలోని వాసవి నగర్ లో గల నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న కొత్తూరి సుధాకర్ ను కందుకూరు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం పరామర్శించి డాక్టర్ ఇచ్చిన సలహా మేరకు మందులు మింగుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. శివరాం వెంట కందుకూరు నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు , ఆర్యవైశ్య సంఘం సభ్యులు ముక్కాల మయూరినాథ్ , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కో - ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్ చంద్ర తదితరులు ఉన్నారు.

## మల్లంపేట ఎస్సీ ఎస్టీ కాలనీకి ఉచిత సోలార్



**దొనకొండ ఏప్రిల్ 6 పెన్ పవర్**

మండలంలోని మల్లంపేట ఎస్సీ కాలనీ నందు సోమవారం సూపర్ డెంట్ ఇంజనీర్ కట్ట శ్రీనివాస్ రావు పర్యటించారు. ఎస్సీ కాలనీ నందు 200 యూనిట్లు వాడుతున్న వినియోగదారులకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ బిగించినటువంటి వాటిని పరిశీలించి పలు సూచనలు ఇవ్వడమైనది. గ్రామంలో ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు దొనకొండ మండల ఏ ఈ నాగూర్ షరీఫ్ మాజీ సర్పంచ్ వెంకటస్వామి మాజీ ఎంపిటిసి చెన్నయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సోమిదేవుపల్లెలో ఎడ్ల బల ప్రదర్శన పోటీ

**గిద్దలూరు(రాచర్ల) పెన్ పవర్,ఏప్రిల్ 6**

రాచర్ల మండలం సోమిదేవుపల్లె గ్రామంలో శ్రీ గణపతి, పోలేరమ్మ,వీరభద్రాది ఆలయాల ధ్వజప్రతిష్టోత్సవ 3వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఎడ్ల బల ప్రదర్శన పోటీలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఆసక్తి ఉన్న ఎడ్ల యజమానులు ఐదు వందల రూపాయల ప్రవేశరుసుంతో పోటీలో పాల్గొనవచ్చు. విజేతలకు వరుసగా రూ.30వేలు,20వేలు,10వేలు నగదు బహుమతులు ఉంటాయి. వివరాలకు 7893172755, 9502901785 సంప్రదించవచ్చు.

## చెరువుల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ విజయ సునీత

**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 6**

జిల్లాలో చెరువులు, కాలువలు, కుంటల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత తెలిపారు. సోమవారం మార్కాపురం మండలంలోని వేములకోట గ్రామంలో నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, జలవనరుల శాఖ, పంచాయతీరాజ్, ఎన్ఆర్ఈజీఎస్ శాఖల సమన్వయంతో వేగంగా కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. జిల్లాలోని 183 సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చెరువులు, కుంటలను పరిశీలించి పూడికతీత పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి యాక్షన్ ప్లాన్ ఇవ్వడంతో పాటు ప్రత్యేక పోర్టల్ తో పర్యవేక్షణ చేస్తామన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ కరవు పిడిత ప్రాంతంలో జల సంరక్షణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నీటి పొదుపు తో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరబోతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన



కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్ ఈ అబూతలిం, తాహసిల్దార్ చిరంజీవి, ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6**

ప్రకృతి సోయగాలతో నిండిన, ఆసియా ఖండంలోనే అతిపెద్ద చెరువులలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన కంభం చెరువుతో ఖ్యాతిగాంచిన కంభం పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించామని జిల్లా అధికారప్రతినిది డాక్టర్ జె వి నారాయణ తెలిపారు సోమవారం ఆయన గిద్దలూరు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. చారిత్రాత్మక ప్రాధాన్యం, వ్యవసాయ సంపద, నీటి వనరుల సమృద్ధి, ప్రశాంతమైన ఆహ్లాదకర వాతావరణంతో కంభం ప్రాంతం ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. పర్యాటక ఆకర్షణగా నిలిచే ఈ చెరువు పరిసరాలు ప్రజలకు విశ్రాంతి, ఆనందాన్ని అందిస్తాయని. ఈ నేపథ్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కంభం మండలంలో "మన ఊరు -- మన జెండా" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చేరెడ్డి గురువారెడ్డి పార్టీ జెండాను ఎగురవేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కంభం వంటి గొప్ప చారిత్రక, ప్రకృతి సంపద కలిగిన పట్టణంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమనన్నారు . ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, దేశభక్తి భావం, సేవా తత్వాన్ని ప్రజల్లో విస్తరించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. దేశాభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త నిబద్ధతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాదం కిషోర్, జిల్లా "మన ఊరు - మన జెండా" కన్వీనర్ డాక్టర్ జేవీ నారాయణ, మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6**

గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన సమీక్ష సందర్భంగా, గత వారం జెడ్పి హై స్కూ కో ఎడ్యుకేషన్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పాఠశాలలో అధిక ఉష్ణోగ్రతలు, వేడి గాలుల కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విద్యార్థులు తెలియజేయగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్వయంగా 10 సీలింగ్ ఫ్యాన్లను పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.




విద్యార్థుల పట్ల ఎమ్మెల్యే చూపుతున్న ప్రేమ, ఆప్యాయతకు కృతజ్ఞతగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు కలిసి ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## కలెక్టర్‌ను కలసిన బిజెపి నేత ఖాదర్ బాషా



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 6**

మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీతను బిజెపి మైనారిటీ నాయకులు సయ్యద్ ఖాదర్ భాష కలిశారు. సోమవారం నాడు కలెక్టర్ ఛాంబర్ లో కలసిన ఖాదర్ భాష పలు సమస్యలను కలెక్టర్ విజయ సునీత దృష్టికి తీసుకుని వెళ్లారు. అలాగే నూతన కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన విజయ సునీతను ముందుగా ఖాదర్ భాష తన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 6**

అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల సందర్భంగా దళిత బహుజన నేత కీ.శే కట్టా. వెంకట నారాయణ స్మృతులలో ఆయన ధర్మపత్ని కట్టా వెంకట సుచరిత ఉద్యమ స్ఫూర్తి సహకారంతో కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్ద ఏప్రిల్ 1 నుండి 13వ తేదీ వరకు జరుగుతున్న నివాళుల కార్యక్రమంలో సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా 5వరోజు జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు కందిపాటి కృష్ణారావు రిటైర్డ్ టీచర్ పుష్పరాజ్ లు పూలమాలతో అంబేద్కర్ కి నివాళులర్పించారు. కార్యక్రమం లో ఏఏడీ అసోసియేషన్ అధ్యక్షులు శీలం సుధీర్, ఉపాసక గాండ్ల హరిప్రసాద్, గేరా మనోహర్, గేరా చిరంజీవి, ముప్పవరపు కిషోర్,జై. శ్రీమిత్, జై. వెంకటరావు,చనమాల కోటేశ్వరరావు, జువ్విగుంట నరసింహారావు, జమ్మలమడుగు రవి,పొనుగోటి ప్రభాకర్,కంకణాల చిన బ్రహ్మయ్య, ఓలిమి అజయ్, పాలేటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడండి

### నీటి భద్రత - యాక్షన్ ప్లాన్ పై మండల అధికారులతో సమీక్ష -ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6**

గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం లో సోమవారం మండల అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల లోని గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల ను ప్రస్తావించారు ,ఎండలు తీక్షణంగా ఉన్నాయని , సాగు నీరు , త్రాగునీరు సమస్యలు ముందునే గుర్తించి వెంటనే పరిష్కారం చేయాలి అని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓలు, ఏపీఓ లు, జల వనరుల శాఖ, తదితర మండల అధికారులు సమీక్ష పాల్గొన్నారు.



